జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్గొండ

సూర్యపేట - యాదాద్రి భువనగిరి

శుక్రవారం 04 సెప్టెంబర్ 2026 పేజీలు: 20





సెప్టెంబర్ 5న నకిరేకల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి

- సభ ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం

2



# కృష్ణాష్టమి వేళ... చిన్నారి క్రిష్ణయ్య..!

శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని కృష్ణుడి రూపంలో ముద్దులొలికే చిన్నారి అనన్య రెడ్డి అలరించాడు.





# పది రోజుల్లో నీటి షెడ్యూల్ విడుదల చేయకపోతే... పోరాటానికి సిద్ధం...!

- అసమర్థ పాలనతో ఆయకట్టును ఎండబెట్టారు
- అసెంబ్లీ సమావేశాల్లో రైతు సమస్యలపై కార్యాచరణ ప్రకటిస్తాం
- 'రైతుధర్నా' సభలో కేటీఆర్
- తనదైన శైలిలో ప్రభుత్వంపై ధ్వజం
- సభ సక్సెస్ తో శ్రేణుల్లో జోష్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 03,(ప్రజాజ్యోతి):**

ప్రాజెక్టుల్లో నీరున్నా.. అసమర్థ పాలనతో ఆయకట్టును ఎండబెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం... రైతాంగం గుండెల్లో మంట రేపిందని, ఈనెల 14 లోపు నీటి షెడ్యూల్ విడుదల చేయకపోతే రైతుల పక్షాన ప్రభుత్వం పై పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు( కేటీఆర్ ) ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో స్థానిక ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్లో నిర్వహించిన 'రైతుధర్నా' కార్యక్రమానికి మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి తో కలిసి హాజరయ్యారు.



# పది రోజుల్లో నీటి షెడ్యూల్ విడుదల చేయకపోతే...

# పోరాటానికి సిద్ధం....!

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో వరి ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. ఆసియా ఖండంలోని అత్య[illegible] రైస్ మిల్లులు కలిగి,పచ్చని పంటలతో కళకళలాడిన మిర్యాలగూడ నేడు సాగునీటి కోసం రైతులు ఆందోళన చెందే పరిస్థితి వచ్చిందన్నారు. మిర్యాలగూడ తో పాటు హుజూర్నగర్ నాగార్జునసాగర్ సూర్యపేట కోదాడ నల్గొండ నకిరేకల్ రైతుల్లో సాగునీటి చింత నెలకొందన్నారు. పంటలు వేసే సమయంలో నీళ్లు ఇస్తారో,ఇవ్వరో తెలియని దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉందన్నారు. ఎన్నికల ముందు రైతు డిక్లరేషన్ పేరుతో రాహుల్ గాంధీ చేత మాయమాటలు చెప్పించి, గద్దెనెక్కిన తర్వాత ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. కెసిఆర్ లక్ష రుణమాఫీ చేస్తే తాము రెండు లక్షలు చేస్తామని, రైతుబంధు కింద పదివేలు ఇస్తే 15000 ఇస్తామని, రైతులతో పాటు కౌలు రైతులకు, ఉపాధి కూలీలకు ఏడాదికి 12,000 ఆర్థిక భరోసా ఇస్తామని మాయ మాటలు చెప్పి ఒక్క హామీ నెరవేర్చలేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలోకొస్తే రైతుబంధుకు రామ్ రామ్ చెప్పాల్సిన పరిస్థితి వస్తుందని, రాష్ట్రం అరిగోస పడుతుందని చెప్పిన ప్రజలు కాంగ్రెస్ మాయలో పడ్డారని, ఇప్పుడు కష్టాలు అనుభవిస్తున్నారని





అన్నారు. శ్రీశైలంలో 875 అడుగుల నీటిమట్టం ఉన్న, సాగర్ కు నీటిని విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. నాగార్జునసాగర్ లో 137 టీఎంసీల నీటి నిల్వలు ఉన్న ఎడమ కాలువకు నీరు ఎందుకు విడుదల చేయటంలేదని ప్రశ్నించారు. ఆంధ్ర పాలకులు దొడ్డిదారిన నీటిని తరలించకపోతున్న ముఖ్యమంత్రి మంత్రులు నోరు మెదపలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. రైతులకు ఎరువులు యూరియా కూడా సక్రమంగా దొరకని దుస్థితి కాంగ్రెస్ పాలనలో కొనసాగుతుందన్నారు. ముందే కేసీఆర్ చెప్పిన జోస్యం ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతుందన్నారు. మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సోయిలేని మంత్రుల వ్యూహార శైలితో ఆయకట్టు ఆగమాగం అవుతుందన్నారు. నాడు కెసిఆర్ హయామంలో సాగర్ లో 510 అడుగులు ఉన్నప్పుడే, సాగు నీటిని విడుదల చేసిన ఘనత ఉందని, కానీ నేడు 535 అడుగుల నీరు ఉన్నప్పటికీ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. మరో పది రోజుల్లో ఆయకట్టుకు నీటి షెడ్యూల్ విడుదల చేయకపోతే రైతుల పక్షాన కోదాడ నుండి హాలియా వరకు పాదయాత్ర చేపట్టి ప్రభుత్వం మెడలో వచ్చేలా ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. సెప్టెంబర్ 7 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో రైతు సమస్యలపై కార్యాచరణను ప్రకటిస్తామన్నారు. కెసిఆర్ నాయకత్వం నాయకత్వంలో రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గానికి తమ ప్రభుత్వంలో కేటాయించిన నిధులు తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత తమదేనన్నారు. సమావేశానికి వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా కార్యకర్తలు రైతులు మహిళలు తరలివచ్చారు. కేటీఆర్ తనదైన శైలిలో ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలతో చేసిన ప్రసంగం అద్యంతం ఆకట్టుకుంది. సభ విజయవంతం కావడంతో బిఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ పెరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, చిరుమర్తి లింగయ్య, రవీందర్ నాయక్, నోముల భగత్, యువనేత నల్లమోతు సిద్ధార్థ తదితరులు మాట్లాడారు. వారితో పాటు మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి,చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 5న నకిరేకల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

**నకిరేకల్, సెప్టెంబర్ 3: ప్రజా జ్యోతి**

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సెప్టెంబర్ 5న నకిరేకల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు హాజరుకానున్న నేపథ్యంలో, నకిరేకల్ మినీ స్టేడియంలో నిర్వహించనున్న





బహిరంగ సభ ఏర్పాట్లను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం పరిశీలించారు. సభా ప్రాంగణంలో వేదిక నిర్మాణం, తాగునీటి సౌకర్యం, పార్కింగ్, విద్యుత్, భద్రత తదితర ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు.భారీ సంఖ్యలో ప్రజలు, పార్టీ శ్రేణులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్, పోలీస్, ఆర్అండ్‌బీ శాఖల అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని వేముల వీరేశం కోరారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ఇల్లు ప్రతి పేద కుటుంబం సొంత కల

## - అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు

## - ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03(ప్రజా జ్యోతి):**



ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య,జిల్లా కాంగ్రెస్ నాయకులు మోరిశెట్టి లక్ష్మాది అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు.గురువారం సూర్యాపేట మండలం రామచంద్రపురం గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డితో కలిసి వీర్ల మౌనికరామచంద్రారెడ్డి, భూపతి ఉపేంద్రసైదులు కుటుంబాల ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.నూతన గృహాల్లో గృహప్రవేశం చేసిన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ పేద,మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. నూతన గృహాల్లో కుటుంబ





సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ప్రజల సంక్షేమం, పేదల అభ్యున్నతే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బుల్ రహీం, సర్పంచ్ గోదదాటి కావ్య సతీష్, ఉపసర్పంచ్ లింగయ్య, మాజీ సర్పంచులు మాలి కవిత అనంతరెడ్డి, మండల్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, బొడ్డు మల్లయ్య, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల అంజయ్య, మాజీ ఎంపీటీసీ బండి ప్రభాకర్ రెడ్డి, నాయకులు నల్లగంటి నర్సయ్య, కొప్పుల లక్ష్మారెడ్డి, చివ్వెంల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దారావత్ వీరన్న నాయక్, మున్సిపల్ కౌన్సిలర్ చిలుముల సునీల్ రెడ్డి, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుగులోతు నాగునాయక్, పడిదల రవి, గుంటూరు చిట్టిబాబు, దుబ్బాక ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ

**మునగాల సెప్టెంబర్03 (ప్రజాజ్యోతి)**

మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ముత్యాలమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించి ముత్యాలమ్మ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచారు. ఆలయ పరిసరాలను విద్యుత్తు దీపాలతో ప్రత్యేకంగా అలకరించారు. ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులతో గణపవరం గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.



# వల్లాల ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ

**శాలిగౌరారం, సెప్టెంబర్ 3: ప్రజా జ్యోతి**



శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ భూపతి తిరుపతమ్మ ఉపేందర్ గౌడ్



విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తుకు నాణ్యమైన విద్య ఎంతో అవసరమని, అందరూ కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.అనంతరం పాఠశాలలో ఎల్పీజీ గ్యాస్‌తో మధ్యాహ్న భోజన పథకాన్ని సర్పంచ్ భూపతి తిరుపతమ్మ ఉపేందర్ గౌడ్, ఉప సర్పంచ్ రాగి దావీదు, వార్డు సభ్యులు ప్రారంభించారు. ఇకపై విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఎల్పీజీ గ్యాస్‌ను వినియోగించి వండేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణమోహన్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, మధ్యాహ్న భోజన వంట సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై బిఆర్ఎస్ అసత్య ప్రచారం

## - వెయ్యి రోజుల ప్రజాపాలన లో తుంగతుర్తి అన్ని రంగాలలో పురోగతి: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగటి రవి గౌడ్

**తుంగతుర్తి, సెప్టెంబర్ 3(ప్రజా జ్యోతి):**

వెయ్యి రోజుల ప్రజాపాలనలో తుంగతుర్తి నియోజకవర్గం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత స్థానిక శాసనసభ్యులు మండల సామెల్ ఆధ్వర్యంలో అన్ని రంగాలలో పురోగతి సాధిస్తూ విజయ పరంపర కొనసాగిస్తుందని కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షుడు రేగటి రవి గౌడ్ అన్నారు. గురువారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రేగటి రవి గౌడ్,తిరుమలగిరి మండల కమిటీ అధ్యక్షుడు సుంకరీ జనార్ధన్, సింగల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, జిల్లా నాయకులు ఎల్సోజు నరేష్ మాట్లాడుతూ.... వెయ్యి రోజుల పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఈ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించారు. దశ దిశల తెలంగాణ రాష్ట్ర ప్రతిష్ట పెరిగేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రగతి పతంలో ముందుకు తీసుకెళుతున్నారని అన్నారు. గత 60 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తి గా మద్దిరాల, నూతనకల్ మండలాల రైతులకు సుమారు 3000 ఎకరాల భూమి పట్టాలు ఇప్పించిన ఘనత ఎమ్మెల్యే సామెల్ ది అన్నారు. ఈ నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుంటే టిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రజా



ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని చెప్పారు. ఇప్పటికే ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే సామెల్ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి బిఆర్ఎస్ నాయకులు ప్రజా పాలనను చూసి బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గుగులోతు స్వాతి భాస్కర్, గుగులోతు జ్యోతి రాము,జిల్లా నాయకులు మారగాని వెంకటయ్య, గ్రంథాలయ చైర్మన్ గంగరాజు,పోలేపాక రామచంద్రు, అనూక్, రేగటి వెంకటేష్, పెండెం రామ్మూర్తి,దాసరి శ్రీను, మహిళా మండల కమిటీ అధ్యక్షురాలు పులి సత్తెమ్మ, తప్పట్ల శంకర్, మాచర్ల అని, పెద్ద బోయిన అజయ్, కొండ రాజు, కొండ పరశురాం, భాష బోయిన వెంకన్న, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాయి గాయత్రి విద్యాలయం లో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు

**మునగాల సెప్టెంబర్03(ప్రజాజ్యోతి):**



మండల కేంద్రంలోని సాయి గాయత్రి విద్యాలయంలో కృష్ణాష్టమి వేడుకలను ముందస్తు గా నిర్వహించారు. పాఠశాలకు సెలవు దినం కావడం వలన ఒకరోజు ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలని ఘనంగా నిర్వహిస్తూ చిన్ని కృష్ణుడు మరియు గోపికల వేషధారణలో పిల్లలు కృష్ణాష్టమి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ వేషధారణతో వచ్చిన విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్పర్సన్ శ్రీమతి ఉషారాణి, ప్రిన్సిపాల్ శ్రీ శంకర్ ప్రభాకర్ రెడ్డి ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లలను చక్కగా వివిధ వేషధారణలతో పంపినందుకు వారికి పాఠశాల తరఫున ప్రిన్సిపల్ శ్రీ శంకర్ ధన్యవాదాలు తెలియజేశారు ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలలో విరివిగా జరుగుతూ ఉంటాయని ఆయన తెలిపారు.

# పాడి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

## - చిట్యాల మార్కెట్‌యార్డులో పాల శీతలీకరణ కేంద్రం ప్రారంభం

**చిట్యాల, సెప్టెంబర్ 3: ప్రజా జ్యోతి**

చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని మార్కెట్‌యార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన పాల శీతలీకరణ కేంద్రాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాల ఉత్పత్తిదారులైన రైతులకు రూ.20 లక్షల విలువైన చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాడి రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి, వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నూతన శీతలీకరణ కేంద్రం అందుబాటులోకి రావడంతో చిట్యాల పరిసర ప్రాంతాల పాడి రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. పాల నిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు రైతులకు గిట్టుబాటు ధర లభించే అవకాశం ఉంటుందన్నారు.కార్యక్రమంలో విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద్-మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పందిరి గీత-రమేష్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.





# నవోదయ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

**చింతపల్లి సెప్టెంబర్ 03(ప్రజాజ్యోతి)**

చింతపల్లి మండలంలోని కుర్మేడు గేటు సమీపంలో ఉన్న నవోదయ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో గురువారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా చిన్నారులు శ్రీ కృష్ణ,గోపికలు వేషధారణలతో అలరించారు.అంగరంగ వైభవంగా ఉట్టికొట్టి వివిధ సంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆనంతుల జంగయ్య గౌడ్, ఉపాద్యాయుని,ఉపాధ్యాయులు వంశీకృష్ణ, పాండు, వెంకటేష్, సంధ్యారాణి, కావ్య, మమత, మాలతి, అమీన్, స్వప్న, మౌనిక, శ్రావణి,రాణి,స్వపతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# నకిరేకల్‌లో సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాస్‌నేత

**నకిరేకల్, సెప్టెంబర్ 3: ప్రజా జ్యోతి**

నకిరేకల్ పట్టణంలోని రాజీవ్ స్టేడియంలో ఈ నెల 5న నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభ ఏర్పాట్లను





నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాస్‌నేత పరిశీలించారు. సభా ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను అధికారులను, పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పున్న కైలాస్‌నేత మాట్లాడుతూ.. నకిరేకల్‌లో నిర్వహించే ముఖ్యమంత్రి సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె చేస్తున్న ఆరోపణలకు దమ్ముంటే బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి బీఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు.

## బాలకృష్ణుల సందడితో వెంపటి పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి

### - రాధాకృష్ణుల వేషధారణలో చిన్నారుల ఆకట్టుకునే ప్రదర్శనలు

**తుంగతుర్తి, సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి):**

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంపటిలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను గురువారం విద్యార్థులు, ఉపాధ్యాయులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో పాల్గొని ఆకట్టుకున్నారు. శ్రీకృష్ణ భక్తి గీతాలకు విద్యార్థులు చేసిన నృత్యాలు, రాధాకృష్ణుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు భీవనపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. పాఠ్యపుస్తకాలతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం విద్యలో ముఖ్యమని తెలిపారు. శ్రీకృష్ణుని జీవితం ద్వారా సత్యం, ధర్మం, ప్రేమ, స్నేహం, ధైర్యం వంటి విలువలను విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లెపాక రవీందర్, గట్టు మాధవి, బండారు భవాని, జీడి అనిల్ కుమార్, మిట్టగడుపుల విక్రం, గుండ్ల ఆంజనేయులు, మౌనిక, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## శాలిగౌరారం పాఠశాలల్లో డీఈఓ ఆకస్మిక తనిఖీ

**శాలిగౌరారం, సెప్టెంబర్ 3: ప్రజా జ్యోతి**

నల్లగొండ జిల్లా విద్యాశాఖాధికారి పి. సుశీందర్ రావు గురువారం శాలిగౌరారం మండలంలోని జి.పి.యు.పి. పాఠశాల శాలిగౌరారం, ఎంపీపీఎస్ శాలిగౌరారం, భవిత కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలు, బోధన తీరును పరిశీలించారు. ఎంపీపీఎస్ శాలిగౌరారంలోని విద్యార్థులందరికీ ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానం మార్గదర్శకాల ప్రకారం బోధన అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. జెడ్పీహెచ్ఎస్ శాలిగౌరారంలోని విద్యార్థులందరికీ గణితంలో ప్రాథమిక అంశాలపై పట్టు సాధించేలా చర్యలు చేపట్టాలని, తెలుగు, ఇంగ్లిష్, హిందీ భాషలను స్పష్టంగా, సులభంగా చదివేలా విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన బోధనా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం భవిత కేంద్రాన్ని సందర్శించిన డీఈఓ అక్కడి రికార్డులను పరిశీలించి, వాటిని ఎప్పటికప్పుడు నవీకరించాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు.





# నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం





**నకిరేకల్, సెప్టెంబర్ 3: ప్రజా జ్యోతి**

నకిరేకల్ పట్టణంలోని గుడిపాటి ఫంక్షన్ హాల్‌లో నకిరేకల్ మున్సిపాలిటీ, మండల పరిధికి చెందిన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సెప్టెంబర్ 5న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నకిరేకల్‌లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు తెలిపారు. రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు, నూతనంగా నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే నిరుపేదలకు రెండో విడతలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పలు ప్రభుత్వ కార్యాలయాల నూతన భవనాలకు కూడా శంకుస్థాపనలు జరగనున్నాయని తెలిపారు. నూతన స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులు రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ బియ్యం పొందే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 1,000 రోజుల కాలంలో కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తదితర సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన 1000 రోజుల సందర్భంగా బైక్ ర్యాలీ

### - కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లపాటి శ్రీనివాసరావు

**మునగాల సెప్టెంబర్03 (ప్రజాజ్యోతి):**





ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మునగాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు తెలియజేస్తూ బైక్ ర్యాలీ నిర్మించారు. అనంతరం మండల కేంద్రంలో నీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించినట్టు ఆయన తెలిపారు. నిరుపేదలు సన్న బియ్యం, ఉచిత కరెంట్, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు ఉచిత బస్ ప్రయాణం లాంటి పథకాలు ప్రజలు పొందుతున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందుతాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాసర్ల శీను,మండల పార్టీ అధ్యక్షులు, కాసర్ల కోటయ్య, ఉపసర్పంచ్ కాసర్ల వెంకట్, గ్రామ శాఖ అధ్యక్షులు ఈదరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి, శెట్టి గిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి స్కూల్‌లో అంగరంగ వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 03,(ప్రజాజ్యోతి):**



మల్లేపల్లి మండల కేంద్రంలో సంస్కృతి స్కూల్ ఆవరణలో శ్రీకృష్ణాష్టమి పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా, కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో ముస్తాబై అందరినీ అలరించారు. దీంతో పాఠశాల ప్రాంగణమంతా పండుగ శోభను సంతరించుకుంది. ఈ వేడుకల్లో సంస్కృతి స్కూల్ డైరెక్టర్ శ్రీ కట్టా వెంకట్ రెడ్డి, కరెస్పాండెంట్ శ్రీమతి కట్టా శిరీష రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీ సుదర్శన్ రెడ్డి పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్ననాటి నుంచే భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పిల్లల్లో ఆధ్యాత్మిక భావనతో పాటు నైతిక విలువలను పెంపొందించేందుకు పాఠశాలలో ఇలాంటి పండుగలను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా ఉట్టి కొట్టే కార్యక్రమం అందరినీ ఎంతగానో ఆకట్టుకుంది. చిన్నారుల కృష్ణుడు, గోపికల వేషధారణలు, వారి సాంస్కృతిక ప్రదర్శనలు తల్లిదండ్రులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణాష్టమి వేడుకలను విజయవంతం చేశారు.



## ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా భారీ బైక్ ర్యాలీ

**అనంతగిరి ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 3 2026**

అనంతగిరిలో ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా టీపీసీసీ పిలుపు మేరకు, రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , కోదాడ శాసన సభ్యురాలు శ్రీమతి పద్మావతి రెడ్డి , మరియు సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య ఆదేశాల మేరకు అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.అనంతగిరి అనురాగ్ కాలేజ్ వద్ద నుండి అనంతగిరి మండల కేంద్రంలోకి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ప్రజా సంక్షేమం, రైతు సంక్షేమం, యువత, మహిళలు మరియు అన్ని వర్గాల అభివృద్ధికి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.





# ప్రతి కుటుంబానికి సంక్షేమం.. ప్రతి ఇంటికీ భరోసా

### - వర్ధమానిగూడెంలో తెల్ల రేషన్ కార్డుల పంపిణీ చేసిన సర్పంచ్ ప్రణిత మంతు నాయక్



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి):**

కొండమల్లేపల్లి మండల పరిధిలోని వర్ధమానగూడెం గ్రామ పంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ సభ్యులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి హాజరై అర్హులైన లబ్ధిదారులకు తెల్ల రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రతి కుటుంబానికి భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.తెల్ల రేషన్ కార్డుల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందుబాటులోకి వస్తాయని, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందుతున్నందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా



సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రణీత మంతు నాయక్, ఉప సర్పంచ్ వెంకటమ్మ, ఫకీర్‌పురం ఉప సర్పంచ్ బోడా, ఫకీర్‌పురం మాజీ ఉప సర్పంచ్ జగదీష్, వార్డు సభ్యులు రాములు, లక్ష్మి, గ్రామ పెద్దలు కటి వెంకన్న, రేషన్ డీలర్ విజయ్, శ్రీను, కిషన్, మోహన్, గణేష్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ సభకు వెళ్తూ నల్గొండలో ఆగిన కేటీఆర్, జగదీష్ రెడ్డి ను ఘనంగా సత్కరించిన దేవరకొండ నాయకుడు వడ్త్య రమేష్

**దేవరకొండ, సెప్టెంబర్ 03,(ప్రజా జ్యోతి) :**

ఉమ్మడి నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించనున్న పార్టీ సభకు వెళ్తున్న మార్గమధ్యంలో, నల్గొండలోని వేడుక కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా చిట్–చాట్ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయనకు మరియు ఉమ్మడి జిల్లా మాజీ మంత్రి వర్యులు, శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి కి దేవరకొండ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు వడ్త్య రమేష్ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. పార్టీ బలోపేతం, నియోజకవర్గ తాజా రాజకీయ పరిణామాలపై ఈ సందర్భంగా నేతలతో చర్చించారు.ఈ కార్యక్రమంలో వడ్త్య రమేష్ వెంట అజ్మాపురం మాజీ సర్పంచ్ రామకృష్ణ, పెద్ద తండా మాజీ సర్పంచ్ కాట్రావత్ వెంకటేష్ నాయక్, యువ నాయకుడు కోటేష్‌తో పాటు దేవరకొండ నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ తుంగతుర్తి మండల నూతన కమిటీ ఎన్నిక

## - మండల అధ్యక్షులుగా బొంకూరి నవీన్ మాదిగ, ఎమ్మెస్పి అధ్యక్షులుగా ఆకారపు యాకయ్య

**తుంగతుర్తి, సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి):**
తుంగతుర్తి మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మండల నూతన కమిటీలను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సూర్యాపేట జిల్లా కమిటీ ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో, మండల ఇన్చార్జి ఇంజమూరి మల్లయ్య అధ్యక్షతన, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కందుకూరి సోమన్న గడ్డం కాసిం సమక్షంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునీ గా బొంకూరి నవీన్ మాదిగ, ఎమ్మెస్పి మండల అధ్యక్షునీగా ఆకారపు యాకయ్య ఎన్నిక కాగా అధికార ప్రతినిధి గా పుల్లూరు రమేష్,ప్రధాన కార్యదర్శి గా గడ్డం ఉమా శివ,ఉపాధ్యక్షులు గా చింతకుంట్ల పవన్ కుమార్, మిట్టగడుపుల సతీష్ కోశాధికారి గా పోలేపాక పరశురామ్,కార్యదర్శులు గా పాల్వాయి సైదులు, కాసర్ల మహేందర్సహాయ కార్యదర్శులు గా చింతకుంట్ల ప్రణయ్, పేరాల అరవింద్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బొంకూరి నవీన్ మాదిగ మాట్లాడుతూ.. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా మంద కృష్ణ మాదిగ అడుగుజాడల్లో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపూరి రాజు, మిట్టగడుపుల పురుషోత్తం, కొండగడుపుల శ్రీను, చెడుపాక గంగరాజు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు, పెద్ద సంఖ్యలో హాజరై నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.



# సన్న వరి పంట వివరాల ఆన్‌లైన్ నమోదుకు సెప్టెంబర్ 10 చివరి గడువు

**నకిరేకల్, సెప్టెంబర్ 3: ప్రజా జ్యోతి**



వానాకాలం (ఖరీఫ్) సీజన్‌లో ప్రభుత్వం గుర్తించిన సన్న రకం వరి పంట సాగు చేసిన రైతులు తమ పంట వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. పంట వివరాల నమోదుకు సెప్టెంబర్ 10వ తేదీ చివరి గడువు అని, గడువులోగా నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం ప్రకటించిన క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందుతుందని నకిరేకల్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో నిర్వహించిన విత్తన డీలర్లు, ఏఈఓల సంయుక్త సమావేశంలో ఏడీఏ తిప్పన విజయేందర్‌రెడ్డి తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం సన్న రకం వరి సాగును ప్రోత్సహించేందుకు కనీస మద్దతు ధరకు అదనంగా క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తోంది. బోనస్ పొందేందుకు ప్రభుత్వం గుర్తించిన సన్న రకాలలో సాగు చేసిన రైతులు తప్పనిసరిగా పంట వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని అధికారులు పేర్కొన్నారు.

**ప్రభుత్వం గుర్తించిన ఏడు సన్న రకాల వరి:**

బీపీటీ5204 (సాంబమసూరి)
ఆర్ఎన్ఆర్15048 (తెలంగాణ సోనా)
కేఎన్ఎం1638 (కూనారం సన్నాలు)
జైశ్రీరామ్
హెచ్ఎంటీ సోనా
డబ్ల్యూజీఎల్44 (సిద్ధి/వరంగల్ సన్నాలు)
కేఎన్ఎం7715



గుర్తింపు పొందిన డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు సంబంధిత డీలర్ల వద్దే పంట వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవచ్చని అధికారులు తెలిపారు. సొంత విత్తనాలు ఉపయోగించిన వారు, ఇతర రైతుల వద్ద నుంచి విత్తనాలు తీసుకుని సాగు చేసిన వారు తమ గ్రామానికి సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)ను సంప్రదించి సెప్టెంబర్ 10లోపు నమోదు పూర్తి చేసుకోవాలని సూచించారు.
సెప్టెంబర్ 10 తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ రిజిస్ట్రేషన్లు స్వీకరించబడవని అధికారులు స్పష్టం చేశారు. రైతులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా పంట వివరాలను నమోదు చేయించుకోవాలని కోరారు.ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ జానిమియా, ఏఈఓలు, విత్తన డీలర్లు కోటగిరి శ్రీనివాస్, క్రిష్ణమూర్తి, బెల్దే గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి గాంధీజీ లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

## - మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

**నాంపల్లి, సెప్టెంబర్, 03(ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు గురువారం నాడు ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికలు, గొల్లభామల వేషధారణలో సందడి చేసి ఆకట్టుకున్నారు. చిన్నారుల వేషధారణ, ఉట్టికొట్టే కార్యక్రమం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని శ్రీకృష్ణాష్టమి విశిష్టతను ప్రతిబింబించేలా సాంస్కృత కార్య క్రమాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా చండూరు మున్సిపల్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడం తోపాటు, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేయడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పండుగల ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువలను ప్రతి ఒక్కరు భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కేటీఆర్‌కు ఎం జి యూనివర్సిటీ విద్యార్థులు పాలిటెక్నిక్ విద్యార్థుల వినతిపత్రం..

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి):**



మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రధాన గేటు వద్ద తెలంగాణ పాలిటెక్నిక్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యార్థుల ప్రతినిధులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు వినతిపత్రం అందజేశారు. జీవో నెంబర్ 97 కారణంగా నల్గొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థుల్లో నెలకొన్న ఆందోళనలను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు... ముఖ్యంగా మూడేళ్ల డిప్లొమా కోర్సు కొనసాగింపు, ఈ సి ఈటి ద్వారా బీటెక్ లేటరల్ ఎంట్రీ, ఎస్ బి టి ఈ టి పరిధి, ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై స్పష్టత కల్పించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని +ూ చీశీ.97ను ఉపసంహరించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కేటీఆర్‌ను కోరారు.అదేవిధంగా, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో అవుట్‌సోర్సింగ్ నియామకాల ప్రక్రియలో అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని ఆరోపిస్తూ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు వాడపల్లి నవీన్ కేటీఆర్‌కు వినతిపత్రం అందజేశారు. నియమాకాల్లో పారదర్శకత, రోస్టర్ విధానం, అర్హతలు మరియు ప్రభుత్వ నిబంధనలు పాటించారా అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. విద్యార్థుల సమస్యలపై కేటీఆర్ సానుకూలంగా స్పందించి, సంబంధిత అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు విద్యార్థి ప్రతినిధులు తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేలా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని విద్యార్థి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్ యూనియన్ నాయకులు అనుముల సురేష్,ఎం జి యు టిఆర్ఎస్వి అధ్యక్షులు వాడపల్లి నవీన్,విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 3వ బెటాలియన్ టి జి ఎస్ పి ప్రెసిడెంట్ గా నాంపల్లి రాంబాబు

**మాడుగుల పల్లి సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి)**

3వ బెటాలియన్ టీజీఎస్పి ఇబ్రహీంపట్నం బెటాలియన్ ప్రెసిడెంట్‌గా నాంపల్లి రాంబాబు (ఎజ 390) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బెటాలియన్ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.నల్లగొండ జిల్లా మాడుగులపల్లి మండలం గుర్రప్పగూడెం గ్రామానికి చెందిన నాంపల్లి రాంబాబు పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ, సహచర సిబ్బందితో సత్సంబంధాలు కొనసాగిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. సిబ్బంది సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపడంతో పాటు, వారి సంక్షేమం కోసం కృషి చేస్తారనే నమ్మకంతో ఆయనను ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నారు. బెటాలియన్ సిబ్బందికి సంబంధించిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని నాంపల్లి రాంబాబు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.నాంపల్లి రాంబాబు ప్రెసిడెంట్‌గా ఎన్నిక కావడం పట్ల గుర్రప్పగూడెం గ్రామస్థులు, మిత్రులు, సహచర సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



## మహిళా సంఘాలకు భారీగా రుణసాయం

### - రూ.9.60 కోట్ల బ్యాంకు రుణాలు..

### రూ.1.50 కోట్ల స్త్రీనిధి రుణాలు



**కొండమల్లేపల్లి, సెప్టెంబరు 3, (ప్రజాజ్యోతి):**

మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసి, మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా కృషి చేయాలని ఎంపీడీవో స్వర్ణలత సూచించారు. కొండమల్లేపల్లి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సమాఖ్య అధ్యక్షురాలు భూతరాజు ప్రేమలత అధ్యక్షతన గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామ సంఘాల కార్యవర్గ సభ్యులు, కార్యనిర్వాహక సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు హాజరయ్యారు.సమావేశంలో ముందుగా 202324 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మహిళా సమాఖ్య ఆడిట్ నివేదికను సమర్పించారు. ఆర్థిక సంవత్సరంలో సమాఖ్య రూ.1,47,632 లాభాన్ని ఆర్జించినట్లు ఆడిటర్ చరిత తెలిపారు.ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో స్వర్ణలత మాట్లాడుతూ చేయూత పింఛన్లు, బాల్యవివాహాల నివారణ, మహిళా సాధికారతపై గ్రామస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యను బహిరంగ విద్యా విధానంలో కొనసాగించాలనుకునే వారిని ప్రోత్సహించాలని కోరారు. 'ఆడపిల్లను రక్షిద్దాం.. ఆడపిల్లను చదివిద్దాం' కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా ఈ నెల వరకు రూ.9.60 కోట్ల మేర రుణాలు అందించినట్లు అధికారులు తెలిపారు. స్త్రీనిధి ద్వారా మరో రూ.1.50 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. మహిళా సంఘాల సభ్యులు రుణాలను



సద్వినియోగం చేసుకుని ఆదాయ మార్గాలను పెంపొందించుకోవాలని సూచించారు.మండల మహిళా సమాఖ్య వచ్చే సంవత్సరానికి నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు మండల ప్రాజెక్టు అధికారి వి.యాదయ్య తెలిపారు. మహిళా సంఘాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది, గ్రామ సంస్థల సహాయకులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.కార్యక్రమంలో కేంద్ర బ్యాంకు కొండమల్లేపల్లి శాఖ మేనేజర్ భీముడు, తెలంగాణ గ్రామీణ బ్యాంకు క్షేత్ర అధికారులు అభిలాష్, రాజేష్, మండల సమాఖ్య సమన్వయకర్త జి.వెంకటేశ్వర్లు, కె.సత్తయ్య, స్త్రీనిధి సహాయ మేనేజర్లు మాధవి, బాబు, మండల సమాఖ్య అధ్యక్షురాలు భూతరాజు ప్రేమలత, కార్యదర్శి భారతి, ఆడిటర్ చరిత తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం



**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 3 ( ప్రజా జ్యోతి):**

నార్కట్ పల్లి మండలం జువ్వి గూడెం గ్రామంలో గురువారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం నార్కట్ పల్లి మండలం మాజీఎంపీపీ సూది రెడ్డినరేందర్ రెడ్డి ధర్మపత్ని ప్రేమలత, బసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దేవాలయ ప్రధాన అర్చకుడు నరసింహచార్యుల ఆధ్వర్యంలో ఈ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య కృపతో ప్రతి ఇంట సుఖశాంతులు, ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు, సిరిసంపదలు, ఉండాలని కోరుకుంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి, మాంద్ర ,షా పల్లి, తొండల వాయి, గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఉద్దీపన ఫౌండేషన్ వైస్ చైర్మన్ వేముల పుష్పక్క (ప్రారంభించారు). ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఉద్దీపన ద్వారా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు ఈ ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని, అవసరమైన వారి ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందజేయడంతో పాటు ఆపరేషన్లు చేయిస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లెందుల కిట్టు, వద్దే భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాయం శ్యాంసుందర్ రెడ్డి, సట్టు సత్తయ్య, సాగర్ల సైదులు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ గుంటి పిచ్చయ్యకు మలేషియాలోని కౌలాలంపూర్ చెందిన తెలుగు ఎక్స్పెక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్లోబల్ ఇన్స్పిరేషన్ అంతర్జాతీయ ప్రతిభా పురస్కారం కి ఎంపిక ప్రత్యేక ఆహ్వానం

**పాలక వీడు, సెప్టెంబర్ 3(ప్రజా జ్యోతి ):**




పాలకీడు మండలం లో లైన్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ గుంటి పిచ్చయ్యకు ఫ్యాన్ ఇండియా సోషియ కల్చరల్ అసోసియేషన్, మలేషియాలోని తెలుగు అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు విజేతగా నిలిచి కళారంగా విశిష్ట సేవలకు గుర్తుగా గ్లోబల్ ఇన్స్పి నేషన్ అంతర్జాతీయ ప్రతిభ పురస్కారం మలేషియా దేశంలోని కౌలాలంపూర్ సెప్టెంబర్ 9న అంతర్జాతీయ తెలుగు మహాసభలు ఘనంగా నిర్వ హిస్తున్నారు అందులో భాగంగా డాక్టర్ గుంటి పిచ్చయ్యకు గ్లోబల్ ఇన్స్పి నేషన్ అంతర్జాతీయ ప్రతిభ పురస్కారం అంద జేయనున్నారు. ఈ అవార్డు మహోత్సవం 2026 ఘనంగా నిర్వహిస్తున్నారు. పాన్ ఇండియా సోషియా కల్చరల్ అధ్యక్షుడు డాక్టర్ అద్దంకి రాజా ఒక ప్రకటనలో తెలియజేశారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన ప్రముఖ కళాకారుడు గిన్నిస్ బుక్ ఆఫ్ వరుణ్ రికార్డు విజేత డాక్టర్ గుండి




పిచ్చయ్యకు ప్రత్యేక ఆహ్వానం అందుకోవడం పట్ల తెలంగాణ రాష్ట్ర సమాజ సమాజం సమైక్య రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, సంగీత నాటక అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ అలేఖ్య పుంజుల అభినందనలు తెలియజేశారు. ఈ అవార్డు రావడం పట్ల పాలకీడు మండల విద్యుత్తు ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

# రవీందర్ మృతి పార్టీకి తీరని లోటు...

**నూతనకల్.. సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి):**

గంట రవీందర్ అకాల మరణం పార్టీకి తీరని లోటు అని దిర్శనపల్లి గ్రామ సర్పంచ్ పాండవుల లింగయ్య అన్నారు.. మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంట రవీందర్ ఇటీవల మృతి చెందడంతో గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించారు సర్పంచ్.. ఈ మేరకు కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రతికి ఉండగా పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడ్డ కమిట్మెంట్ ఉన్న కార్యకర్త రవీందర్ అని ఆయన కొడియాడారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



# చెయ్యికి టాటా.. కారెక్కిన కార్యకర్తలు..

**నూతనకల్.. సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి):**

మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన 12వ వార్డు సభ్యుడు ఇరుగు మల్లేష్ తో పాటు పలువురు గురువారం తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు.. ఈ మేరకు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కిషోర్.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జోష్యం చెప్పారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ కనకటి వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్, చుడి లింగారెడ్డి, మన్యం సైదులు, ఏర్పుల కిరణ్, కనకటి లింగయ్య, మన్యం రమేష్, సుధాకర్, మల్లేష్, ఉపేందర్, నగేష్, లింగయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు,,



# విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలి

## - గీతాంజలి హైస్కూల్లో పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన

**శాలిగౌరారం, సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి):-**

విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకొని సత్ప్రవర్తనతో మెలగాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ రేవతి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని గీతాంజలి విద్యాలయంలో ఆడపిల్లలను అసభ్యకరంగా తాకడం,బాల్య వివాహాలు,ఫోక్సో కేస్,మత్తు పదార్థాల వాడకం,చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులందరూ సోదర భావంతో మెలగాలని,ఆడపిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించకూడదని,ఫోక్సో కేసుల వలన అబ్బాయిలు తమ జీవితాన్ని కోల్పోతారని ఆమె అన్నారు.డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,అపరిచిత వ్యక్తుల నుంచి ఏమైనా హాని కలిగినచో చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత,గీతాంజలి విద్యాలయం కరస్పాండెంట్ దొంతూరి పరమేశ్వర్,ప్రిన్సిపల్ ప్రభంజన్,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# పోచంపల్లిలో క్రీడా సంబురానికి సన్నాహాలు.. - ఎస్జిఎఫ్2026కు క్రీడాకారుల ఎంపికలు!

## - మండల విద్యాధికారి పి. ప్రభాకర్

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 3 (ప్రజాజ్యోతి):**

మండల స్థాయి ఎస్జిఎఫ్ 2026 క్రీడల సన్నాహక సమావేశం విద్యాధికారి పి. ప్రభాకర్ అధ్యక్షతన గురువారం విద్యాశాఖ కార్యాలయంలో నిర్వహించారు. అండర్14, అండర్17 బాల, బాలికల విభాగాల్లో కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ సెలెక్షన్ల నిర్వహణపై చర్చించారు.బాలికల సెలెక్షన్స్ సెప్టెంబర్ 8న, బాలుర సెలెక్షన్స్ సెప్టెంబర్ 9న పోచంపల్లి బాయ్స్ హైస్కూల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు తప్పనిసరిగా బోనాఫైడ్ సర్టిఫికెట్తో హాజరుకావాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యాధికారి ప్రభాకర్ మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. సమావేశంలో ఎస్జిఎఫ్ కార్యదర్శి టి. ఉపేందర్, పిడిలు ఎన్. వెంకట్ రామిరెడ్డి, బి. శ్రీనివాసులు, ఎండి. ఇమ్రాన్, బి. కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# 6 గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## - మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య వెల్లడి

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన పై మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆదేశాలకు మేరకు నకిరేకల్ నియోజకవర్గం నార్కట్ పల్లి పట్టణంలోని శబరి గార్డెన్ లో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మరియు రైతులతో కలిసి రైతు సదస్సు కార్యక్రమం దాదాపు 2000 మందితో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని, 420 హామీల తో మోసం చేసిందని, వెయ్యి రోజుల పాలన ప్రజలను అంధకారంలో నెట్టిందన్నారు. వ్యవసాయంపై విధ్వంసం సృష్టిస్తూ నాగార్జునసాగర్ లో నీళ్లు సరిపడా ఉన్నప్పటికిని రైతులకు సాగునీరు ఇవ్వకుండా రైతుల పంట పొలాలు ఎండి పోయేలా చేసి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని, రైతులకు 24 గంటల కరెంటు ఇవ్వకుండా కరెంట్ కోతలతో తరచూ లో వోల్టేజ్ సమస్యలతో మోటర్లు కాలిపోయేలా చేశారని, రైతులకు నేరుగా యూరియా ఇవ్వకుండా ఆన్లైన్ లింకు పెట్టి రైతులకు నేరుగా అందాల్సిన యూరియా బ్లాక్ మార్కెట్లో అమ్ముకునే కార్యక్రమం చేశారన్నారు. రైతు బీమా ఇవ్వకుండా, బీమా పాలసీ రెన్యువల్ చేయకుండా రైతులను మోసం చేస్తుందన్నారు.



# వైద్య వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు

## - మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి హెచ్చరిక

**హాలియా,సెప్టెంబర్3(ప్రజా జ్యోతి)**

పట్టణంలోని సాగర్ రోడ్డులో ఉన్న సాగర్ ఎల్–1 మైనర్ కాలువలో ఇష్టారాజ్యంగా వైద్య వ్యర్థాలను పారబోసిన పలు మెడికల్ షాపుల యజమానులకు,ప్రథమ చికిత్స కేంద్రాల (ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు) నిర్వాహకులకు మున్సిపల్ కమిషనర్ కె.రవీందర్ రెడ్డి మంగళవారం భారీ జరిమానా విధించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజారోగ్యానికి,పర్యావరణానికి తీవ్ర విఘాతం కలిగించేలా సాగునీటి కాలువలో వైద్య వ్యర్థాలను పడేయడం క్షమించరాని నేరమని ఆగ్రహం వ్యక్తం చేశారు.నిబంధనలకు విరుద్ధంగా కాలువలను చెత్తకుండీలుగా మారిస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. వైద్య వ్యర్థాల సేవకరణ, నిర్మూలనకు నిర్దేశించిన ప్రత్యేక పద్ధతులను మాత్రమే పాటించాలని,కాలువల్లో గానీ, బహిరంగ ప్రదేశాల్లో గానీ వ్యర్థాలను పారబోస్తే సహించేది లేదని హెచ్చరించారు.మరోసారి నిబంధనలను ఉల్లంఘించి కాలువల్లో వ్యర్థాలు వేసినట్లు తేలితే సదరు మెడికల్ షాపులు,ప్రథమ చికిత్స కేంద్రాలను వెంటనే సీజ్ చేయడంతో పాటు,వాటి ట్రేడ్ లైసెన్సులను రద్దు చేస్తామని తీవ్రంగా హెచ్చరించారు. వ్యాపార నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరించి పట్టణ పరిశుభ్రతకు,ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు

**రామన్నపేట సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో గురువారం విద్యార్థులకు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో హాజరై వేడుకలలో పాల్గొన్నారు. ఉట్లు కొట్టడం, ఆనంద తాండవం నృత్యాల తో అందరినీ ఆకట్టుకునే విధంగా వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఉట్ల ఉత్సవంలో విద్యార్థులు అందరూ ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి.సురేష్, అకాడమిక్ డైరెక్టర్ జె. మణి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మురళి, రషీద్, అలిం, ఉమారాణి , వినోద, పూనం, లావణ్య, ఆసియా, ఫారియా తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్‌లో కేటీఆర్‌కు ఘన స్వాగతం

## - శాలువాతో సత్కరించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల

## - 'సీఎం సీఎం' అంటూ హోరెత్తించిన గులాబీ శ్రేణులు

**చౌటుప్పల్, సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి)**



మిర్యాలగూడ రైతు మహా ధర్నాకు వెళ్తున్న భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావుకు చౌటుప్పల్ లో బిఆరెస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. హైదరాబాద్ నుంచి మిర్యాలగూడ వెళ్తున్న క్రమంలో చౌటుప్పల్ మీదుగా ప్రయాణిస్తున్న కేటీఆర్ కాన్వాయ్ వద్దకు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకున్నారు.మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కేటీఆర్‌ను సాదరంగా ఆహ్వానించి, పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కేటీఆర్ రాకతో స్థానిక బీఆర్‌ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులు ' సీఎం కేటీఆర్', 'సీఎం సీఎం' అంటూ పెద్దపెట్టున నినాదాలు చేస్తూ పరిసరాలను హోరెత్తించారు. ఆయన వెంట మాజీ ఐపీఎస్ అధికారి ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి, పల్లె రవికుమార్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బీఆర్‌ఎస్ చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, తాడూరి పరమేష్,పట్టణ శాఖ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, సర్పంచ్ సూర్వి మల్లేష్ గౌడ్, నాయకులు కొత్త పర్వతాలు యాదవ్, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, డోనూరు జంగారెడ్డిలతో పాటు భారీ సంఖ్య లో కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పాలన

## - మహిళలు, రైతులు, పేద కుటుంబాలకు ప్రభుత్వం అండ

## - బీఆర్‌ఎస్ పదేళ్లు.. కాంగ్రెస్ మూడేళ్ల పాలనపై బహిరంగ చర్చకు సిద్ధం

## - చింతలపాలెంలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు




**చింతలపాలెం, సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి) :**

బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో సాధ్యం కాని ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలోనే అమలు చేసి చూపించిందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంద్రారెడ్డి అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా చింతలపాలెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేదలు, మహిళలు, రైతులు, నిరుపేద కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో మంజూరు కానీ రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల వ్యవధిలోనే మంజూరు చేసిందని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సన్నబియ్యం ఉచితంగా అందిస్తూ ఆహార భద్రతకు భరోసా కల్పిస్తోందన్నారు. కొత్త పెన్షన్ల మంజూరుకు ప్రభుత్వం ఇప్పటికే జీవో జారీ చేసిందని, పెంచిన పెన్షన్లకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొన్నారు. ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.

**బీఆర్‌ఎస్ పదేళ్ల పాలన.. కాంగ్రెస్ మూడేళ్ల పాలనపై బహిరంగ చర్చకు సిద్ధం**

బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనకు, కాంగ్రెస్ మూడేళ్ల పాలనకు సంబంధించిన అభివృద్ధి, సంక్షేమంపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని నరాల కొండారెడ్డి, ఇంద్రారెడ్డి సవాల్ చేశారు. ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో మరింత మెరుగైన పాలన అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు చెన్నకేశ వెంకయ్య, లకావత్ సైదులు, కరణం హనుమయ్య, దాదాబుడే, మాలావత్ సామ్య నాయక్, ఉప సర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు వేములూరి రంగాచారి,చిలకల శ్రీనివాసరెడ్డి, కాకునూరి హనిమిరెడ్డి, మోర్తాల సీతారెడ్డి, జానీమియా, పరిమి రాంబ్రహ్మం, చింతిరాల సురేందర్, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆస్తులు ఎన్ని ఉన్నా.. ఆరోగ్యం లేకుంటే అంతా శూన్యమే!

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి)**




మనిషి జీవితంలో డబ్బు సంపాదించాలి.. ఇల్లు కట్టుకోవాలి.. భూములు కొనాలి.. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలి.. ఇలా ఎన్నో ఆశలతో పరుగులు తీస్తుంటాడు. ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు సంపాదన కోసం శ్రమిస్తాడు. కానీ ఈ పరుగులో తన ఆరోగ్యాన్ని మాత్రం మరిచిపోతాడు.ఒక రోజు అనారోగ్యం తలుపు తట్టినప్పుడు అసలు నిజం అర్థమవుతుంది. బ్యాంకు ఖాతాలో డబ్బు ఉండొచ్చు.. ఇంటి నిండా సౌకర్యాలు ఉండొచ్చు.. ఎకరాల కొద్దీ భూములు ఉండొచ్చు.. కానీ ఆరోగ్యం లేకపోతే వాటిని అనుభవించే ఆనందం ఉండదు.ఒకప్పుడు కుటుంబంతో కలిసి నవ్వుతూ భోజనం చేసిన వ్యక్తి.. అనారోగ్యం కారణంగా మందుల మధ్య కాలం గడపాల్సి వస్తుంది. ఎంతో ఇష్టమైన ఆహారం కళ్లముందున్నా తినలేని పరిస్థితి వస్తుంది. ఎంత డబ్బు ఉన్నా ఆరోగ్యాన్ని తిరిగి కొనలేని పరిస్థితి ఎదురవుతుంది.అందుకే ఆరోగ్యం ఉన్నప్పుడే దాని విలువ తెలుసుకోవాలి. సమయానికి భోజనం చేయడం, పోషకాహారం తీసుకోవడం, ప్రతిరోజూ కొంత సమయం వ్యాయామానికి కేటాయించడం, తగినంత నిద్రపోవడం, ఒత్తిడిని తగ్గించుకోవడం వంటి చిన్న చిన్న అలవాట్లు జీవితాన్ని ఆరోగ్యంగా మార్చగలవు.డబ్బు పోతే మళ్లీ సంపాదించుకోవచ్చు.. ఆస్తి పోతే తిరిగి సంపాదించుకోవచ్చు.. కానీ పోయిన ఆరోగ్యాన్ని పూర్తిగా తిరిగి పొందడం ప్రతిసారీ సాధ్యం కాదు.జీవితంలో మనం పిల్లలకు ఆస్తులు ఇవ్వాలని కోరుకుంటాం. కానీ అంతకంటే గొప్ప వారసత్వం ఆరోగ్యకరమైన జీవనశైలి, మంచి అలవాట్లు, ప్రశాంతమైన మనసు.చివరికి మనిషి వెంట వచ్చే ఆస్తి ఏదీ లేదు. జీవించినంత కాలం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండటమే నిజమైన సంపద.కాబట్టి సంపాదించండి.. ఆస్తులు కూడబెట్టండి.. కానీ అందుకోసం ఆరోగ్యాన్ని మాత్రం పణంగా పెట్టకండి. ఎందుకంటే ఆస్తిపాస్తులు ఎన్ని ఉన్నా.. ఆరోగ్యం లేకపోతే అన్నీ వ్యర్థమే! ఆలోచించండి మిత్రమా.

# మాట నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం

## - హాలియాలో ఘనంగా వేడుకలు

**హాలియా,సెప్టెంబర్3(ప్రజా జ్యోతి)**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా హాలియా మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో బస్టాండ్ నుండి ప్రధాన సెంటర్ వరకు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ జెండాలు చేతబూని, ప్రజా ప్రభుత్వ సంక్షేమ విజయాలను కొనియాడుతూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలతో హాలియా పురవీధులు దద్దరిల్లాయి. అనంతరం ప్రధాన సెంటర్‌లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ విజయవంతంగా 1000 రోజుల సంక్షేమ పాలన పూర్తి చేసుకోవడం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజా సంక్షేమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్



కౌన్సిలర్ సలహాదారులు చిట్టి ప్రోలు కరుణా సాగర్,మజాహర్ మొహినుద్దీన్,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి,పాండు నాయక్,మహమ్మద్ బాబుద్దీన్, మహమ్మద్ రషీద్,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# టూరిజం పార్కులో షాదన్ విద్యార్థుల సందడి



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 3 (ప్రజాజ్యోతి):**

హైదరాబాద్‌కు చెందిన షాదన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు గురువారం భూదాన్ పోచంపల్లి టూరిజం పార్కును సందర్శించారు. విద్యార్థులు పార్కులోని పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించారు. పోచంపల్లి ప్రాంతం ప్రత్యేకతలు, పర్యాటక విశేషాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు స్నేహితులతో కలిసి సందడి చేస్తూ ఫొటోలు దిగారు. పర్యాటక పార్కు పరిసరాల ఆహ్లాదకరమైన వాతావరణం విద్యార్థులను ఆకట్టుకుంది. విద్యార్థుల పర్యటనతో టూరిజం పార్కులో సందడి నెలకొంది.

# నాగార్జునలో ముందస్తు కృష్ణాష్టమి...

**నూతనకల్.., సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుని,గోపికల వేషధారణలు వేసి ప్రదర్శించి చూపరులను అలరింపజేశారు. చిన్నారులు చేసిన నృత్యాలు, కోలాటాలు,ఉట్లు కొట్టే కార్యక్రమములు ఎంతగానో ఆకట్టుకున్నాయి.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడంతో పాటు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థులలో ఆధ్యాత్మిక భావన పెంపొందింప చేయడానికి ఉపకరిస్తుందని పేర్కొన్నారు.విద్యార్థులకు శ్రీ కృష్ణాష్టమి ప్రత్యేకతను, విశేషతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,మొగుళ్ల వెంకటనారాయణ,బిక్కి రామన్న,మహమ్మద్ మతిన్, నల్లగొండ వెంకట్,మొగుళ్ళ మధుసూదన్ గౌడ్,సౌమ్య, ప్రియాంక, రాజేశ్వరి, సునీత, హేమలత,ప్రియాంక,స్వప్న, పావని,శ్రీలత,సంధ్య,యాస్మిన్ రాజేశ్వరి,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మండల స్థాయి క్రీడా పోటీల్లో సత్తా చాటిన సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు

## - పతకాల పంటతో పాఠశాలకు కీర్తి ప్రతిష్ఠలు

**గరిడేపల్లి,సెప్టెంబర్ 03(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని వెలిదండ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల్లో పొనుగోడు గ్రామానికి చెందిన సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి సత్తా చాటారు.వివిధ క్రీడాంశాల్లో పోటీపడిన విద్యార్థులు ఉత్తమ ప్రదర్శనతో విజయాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు.క్రీడా మైదానంలో విద్యార్థులు చూపిన ప్రతిభ, పట్టుదల,క్రమశిక్షణ అందరినీ ఆకట్టుకుంది. విజేతలుగా నిలిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం అభినంద నీయమని, భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ మరిన్ని విజయాలు సాధించాల ని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది.క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల కరెస్పాండెంట్ రెవరెంట్ ఫాదర్ స్వామినాథన్ , అడ్మినిస్ట్రేటర్ రెవరెంట్ ఫాదర్ ప్రశాంత్ కుమార్,ప్రిన్సిపల్ సిస్టర్ స్పందన,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు అభినందనలు తెలిపారు.



# బోనమెత్తిన చింతలపాలెం



**చింతలపాలెం, సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి):**
చింతలపాలెం మండల కేంద్రంలో ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను బీఆర్ఎస్, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముత్యాలమ్మ పండుగ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, ట్రాక్టర్లను ప్రత్యేకంగా అలంకరించి, వాటికి ప్రభలను కట్టి ఊరేగింపులో పాల్గొన్నారు. బీఆర్ఎస్, సీపీఎం పార్టీల రంగులతో ముస్తాబైన ట్రాక్టర్లు పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పు వాయిద్యాలు, భక్తుల సందడి మధ్య సాగిన ఊరేగింపు గ్రామంలో పండుగ శోభను తీసుకొచ్చింది. మహిళలు, యువతులు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలను తలపై ధరించి భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ తల్లి ఆలయానికి ఊరేగింపుగా వెళ్లారు. ఆలయానికి చేరుకున్న అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. చిన్నారులు నూతన వస్త్రాలతో వేడుకల్లో పాల్గొని సందడి చేయగా, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పండుగలో భాగస్వాములయ్యారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో చింతలపాలెం సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి, మోర్తాల వెంకటరెడ్డి, కందుల సుందరమోలేశ్వరరెడ్డి, జంగాల పుల్లయ్య, ఉసిరికాయల వెంకట్ గౌడ్, యర్రం లక్ష్మారెడ్డి, వై రామిరెడ్డి, పల్లె రమేష్ రెడ్డి, షేక్ షబిల్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థులు.. ఎస్జీఎఫ్ పోటీలు ముగింపు



**చింతలపాలెం, సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి):**
విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలకు ఎంతో ప్రాధాన్యం ఉందని మండల విద్యాధికారి నారపరాజు శ్రీనివాస్ అన్నారు. చింతలపాలెం జడ్పీహెచ్ఎస్‌లో రెండు రోజులుగా నిర్వహిస్తున్న మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడా పోటీలు బుధవారం ఘనంగా ముగిశాయి. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని క్రీడా ప్రతిభను చాటుకున్నారు. అండర్14, అండర్17 విభాగాల్లో బాలబాలికలకు నిర్వహించిన పోటీల్లో విజేతలు, ద్వితీయ స్థానాల్లో నిలిచిన జట్లకు ముగింపు కార్యక్రమంలో బహుమతులు అందజేశారు. కబడ్డీ విభాగంలో.. అండర్14 బాలికల్లో కేజీబీవీ చింతలపాలెం ప్రథమ, ఉషోదయ విద్యాలయం ద్వితీయ స్థానంలో నిలిచాయి. బాలుర విభాగంలో అరుణోదయ హైస్కూల్ ప్రథమ, ప్రతిభ హైస్కూల్ ద్వితీయ స్థానాన్ని సాధించాయి. అండర్17 బాలికల్లో ఉషోదయ విద్యాలయం ప్రథమ, జడ్పీహెచ్ఎస్ వీఎన్‌పురం (దొండపాడు) ద్వితీయ స్థానంలో నిలవగా.. బాలుర విభాగంలో జడ్పీహెచ్ఎస్ తమ్మవరం ప్రథమ, జడ్పీహెచ్ఎస్ చింతలపాలెం ద్వితీయ స్థానాన్ని సాధించాయి. వాలీబాల్‌లో.. అండర్14 బాలికల్లో జడ్పీహెచ్ఎస్ వీఎన్‌పురం (దొండపాడు) ప్రథమ, జడ్పీహెచ్ఎస్ చింతలపాలెం ద్వితీయ స్థానంలో నిలిచాయి. బాలుర విభాగంలో సీత మెమోరియల్ స్కూల్ ప్రథమ, జడ్పీహెచ్ఎస్ వీఎన్‌పురం ద్వితీయ స్థానాన్ని సాధించాయి. అండర్17 బాలికల్లో జడ్పీహెచ్ఎస్ వీఎన్‌పురం ప్రథమ, కేజీబీవీ చింతలపాలెం ద్వితీయ స్థానంలో నిలవగా.. బాలుర విభాగంలో సీత మెమోరియల్ స్కూల్ ప్రథమ, జడ్పీహెచ్ఎస్ వీఎన్‌పురం ద్వితీయ స్థానాన్ని సాధించాయి. ఖోఖోలో.. అండర్14 బాలికలు, బాలుర విభాగాల్లో డీఏవీ హైస్కూల్ దొండపాడు ప్రథమ స్థానంలో నిలిచింది. బాలికల్లో జడ్పీహెచ్ఎస్ తమ్మవరం, బాలురలో జడ్పీహెచ్ఎస్ చింతలపాలెం ద్వితీయ స్థానాలు సాధించాయి. అండర్17 బాలికల్లో సీత మెమోరియల్ స్కూల్ ప్రథమ, కేజీబీవీ చింతలపాలెం ద్వితీయ స్థానంలో నిలవగా.. బాలుర విభాగంలో డీఏవీ హైస్కూల్ దొండపాడు ప్రథమ, జడ్పీహెచ్ఎస్ వీఎన్‌పురం ద్వితీయ స్థానాన్ని సాధించాయి. విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులను కీర్తిశేషులు స్వామి జ్ఞాపకార్థం ఆయన తండ్రి భూక్య బాలు, 2014 – 15 పదో తరగతి బ్యాచ్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ విజేతలతో పాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బహుమతుల దాత భూక్య బాలు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రతకు 40 బారికేడ్లు అందజేత

## - వెళ్ళంకి శంకర్‌రావు ఆర్థిక సహకారంతో పోలీస్ శాఖకు బారికేడ్లు

## - రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి: ఎమ్మెల్యే బాలు నాయక్





**దేవరకొండ, సెప్టెంబర్ 03, (ప్రజా జ్యోతి) :**

రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు వాహనదారులు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని వెళ్ళంకి ఫుడ్స్ అధినేత వెళ్ళంకి శంకర్‌రావు తన ఆర్థిక సహకారంతో దేవరకొండ పోలీస్ శాఖకు 40 రోడ్డు భద్రత బారికేడ్లను తయారు చేయించి అందజేశారు. చింతపల్లి మండలం తీదేడు గేటు వద్ద ఉన్న వెళ్ళంకి ఫుడ్స్ వ్యవసాయ క్షేత్రంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో బారికేడ్లను పోలీస్ శాఖకు అందజేశారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ బారికేడ్లను పరిశీలించి, ప్రజల భద్రత కోసం తన వంతు సహకారం అందించిన దాత వెళ్ళంకి శంకర్‌రావును అభినందించారు.

### ప్రమాదాల నివారణకు బారికేడ్లు ఎంతో ఉపయోగకరం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌నాగార్జునసాగర్ ప్రధాన రహదారిపై రాకపోకలు అధికంగా ఉంటాయని, ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ఈ బారికేడ్లను ఏర్పాటు చేయడం ద్వారా వాహనాల వేగాన్ని నియంత్రించడంతో పాటు రహదారి భద్రతను మెరుగుపరచవచ్చని అన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఇటువంటి సామాజిక కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.
రోడ్డు భద్రత విషయంలో ప్రజలు, వాహనదారులు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, అతివేగానికి దూరంగా ఉండటం, రాత్రివేళల్లో జాగ్రత్తగా ప్రయాణించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు.

### సీసీ కెమెరాల ఏర్పాటుకు కూడా సహకారం

దాత వెళ్ళంకి శంకర్‌రావు మాట్లాడుతూ.. రోడ్డు భద్రతతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. భవిష్యత్తులో అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేసేందుకు సహకరిస్తానని చెప్పారు.ఒక సీసీ కెమెరా ద్వారా అనేక ప్రాంతాల్లో నిఘా కొనసాగించవచ్చని, నేరాల నియంత్రణతో పాటు ప్రమాదాలు, అసాంఘిక కార్యకలాపాలను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయని అన్నారు. పోలీస్ శాఖకు ప్రజల సహకారం ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.

### శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసుల కృషి అభినందనీయం

ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ.. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. రహదారులపై బారికేడ్ల ఏర్పాటు వల్ల ట్రాఫిక్ నియంత్రణ మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.
ప్రజల భద్రత కోసం ముందుకు వచ్చి 40 బారికేడ్లను అందించిన వెళ్ళంకి శంకర్‌రావు సేవాభావాన్ని



ఎమ్మెల్యే బాలు నాయక్‌తో పాటు పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డీఎస్పీ, కొండమల్లేపల్లి సీఐ, దేవరకొండ సీఐ, కొండమల్లేపల్లి ఎస్ఐ, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జటావత్ హరి నాయక్, మాజీ ఎంపీపీ కొండూరు పవన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, తీదేడు మాజీ సర్పంచులు జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, చందంపేట మండల అధ్యక్షుడు దొండేటి మల్లా రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, వి పి ఓ విజయ్ ,కార్యదర్శిలు కిరణ్ కుమార్, చంద్రశేఖర్, కసారపు శ్రీను, గునమోని కొండల్, నర్సింహారెడ్డి, నవీన్, రామవత్ హనుమ నాయక్,భగ్గు, శివర్ల శంకర్ యాదవ్, గునమోని శ్రీనివాస్, కలగొని రాజశేఖర్, కొరివి యాదగిరి, మర్రు మీనా రావు, పల్లెటి నర్సింహ, సందే లక్ష్మయ్య, రాశిక వెంకటేష్, గునమోని అంజయ్య, తిరుపతి, బసు, శ్రీను, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---



# సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యేలు

**నకిరేకల్: సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి**



సెప్టెంబర్ 5న నకిరేకల్ మినీ స్టేడియంలో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక ప్రజా వికాస సభకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో గురువారం ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుతో కలిసి సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. సభకు హాజరయ్యే ప్రజలు, పార్టీ శ్రేణులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేదిక, పార్కింగ్, భద్రత, ఇతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. సభను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

## - పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలి

## - వైద్యులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

## - సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03(ప్రజా జ్యోతి):**

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్యాధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన,నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు.వైద్యులు,సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు.గురువారం సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.తొలుత పురుషులు,మహిళల ఓపీ విభాగాలను పరిశీలించి ఔట్‌పేషెంట్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఆ రోజు ఎంతమంది రోగులు ఓపీకి వచ్చారనే వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఏఎంసీ వార్డును పరిశీలించి డ్యూటీ డాక్టర్లతో మాట్లాడారు.రోగులకు వైద్య సేవలు






అందించేందుకు రౌండ్లు పూర్తయ్యాయా లేదా అని ఆరా తీశారు.పీఎంజేవై,ఆరోగ్యశ్రీ,ఆయుష్మాన్ భారత్ పేషెంట్ రిజిస్ట్రేషన్ కౌంటర్,డ్రగ్స్ స్టోర్ రూమ్,జనరల్ మెడిసిన్ విభాగాలను కలెక్టర్ పరిశీలించారు.డయాగ్నస్టిక్ రూమ్,బ్లడ్ శాంపిల్ కౌంటర్‌ను తనిఖీ చేసి రోగులకు నిర్వహించిన పరీక్షలు,వాటి ఫలితాల వివరాలను తెలుసుకున్నారు.డయాగ్నస్టిక్ కెమికల్స్ నిల్వలపై సిబ్బందిని ఆరా తీశారు.జనరల్ వార్డును పరిశీలించిన కలెక్టర్ రోగుల ఆరోగ్య పరిస్థితిపై డ్యూటీ డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.మందుల రియాక్షన్‌తో చికిత్స పొందుతున్న తిరుమలగిరికి చెందిన రహీమా బేగంను పరామర్శించి,ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.రియాక్షన్‌కు గల కారణాలను తెలుసుకుని,ఆమెకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆర్ఎంను ఆదేశించారు.



### ఫీవర్ కేసులపై ప్రత్యేక దృష్టి

ప్రస్తుతం వర్షాకాలం కావడంతో డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలోని మెడికల్ వార్డులను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతిరోజూ ఫీవర్ కేసులు, అడ్మిషన్లు, డిశ్చార్జ్ల వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. మందుల కొరత రాకుండా అవసరమైన బఫర్ స్టాక్ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.

### మౌలిక వసతులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు అత్యాధునిక శస్త్రచికిత్సలకు అవసరమైన మందులు, వైద్య పరికరాల కొనుగోలుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పేద ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.దూర ప్రాంతాల నుంచి వచ్చే వృద్ధులు,దివ్యాంగుల సౌకర్యార్థం ఆసుపత్రి బయట వీల్‌చైర్లు అందుబాటులో ఉంచాలని ఆర్ఎం, డ్యూటీ డాక్టర్లను ఆదేశించారు.ఆసుపత్రిలో పనిచేసే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రెస్ కోడ్ పాటించడంతో పాటు ఐడీ కార్డులు ధరించాలని స్పష్టం చేశారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా వైద్యులు వాణి, జనార్ధన్, అనిత, శ్రీలత, ఉపేందర్, యశ్వంత్, వినయ్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




# పాలకవీడు మౌనిక స్కూల్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**పాలకవీడు, సెప్టెంబర్ 3(ప్రజా జ్యోతి):**

పాలకవీడు స్థానిక మౌనిక హైస్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను గురువారం రోజున ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంతో వైభవంగా, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణమంతా ఆధ్యాత్మిక శోభతో విలసిల్లింది. చిన్నారి విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించగా, వారందరి ప్రదర్శనలు లీలాకృష్ణుడి జ్ఞాపకాలను గుర్తుచేశాయి.పాఠశాల ప్రిన్సిపల్ ఆదిమల్ల గోపి మాట్లాడుతూ... “సమాజంలో ధర్మాన్ని రక్షించి, అధర్మాన్ని నశింపజేసేందుకు శ్రీకృష్ణ భగవానుడు జన్మించారు. చిన్నతనం నుంచే పిల్లలకు మన సంస్కృతి, సాంప్రదాయాలు, ధార్మిక విలువలను నేర్పించాలనే ఉద్దేశంతోనే పాఠశాలలో వేడుకలు నిర్వహిస్తున్నాం. శ్రీకృష్ణుని బోధనలు, భగవద్గీతలోని సూత్రాలు నేటి తరం విద్యార్థులకు ఎంతో మార్గదర్శకం“ అని తెలిపారు.అనంతరం విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చివరిగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా నిర్వహించిన ‘ఉట్టి కొట్టే కార్యక్రమం’ అందరినీ అలరించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,శ్రీలత, మమత, సౌజన్య, మనీషా,పద్మ,మణి, జానకీ విజయలక్ష్మి విద్యార్థులు మరియు బోధన  నాగరాజు, శ్రీను, సామామ్మ తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# మండల పార్టీ అధ్యక్షుడు నెర్మటి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పీఏ పల్లి మండలం అజ్మాపురం కొట్టాలగడ్డ తండాలో భారీ చేరికలు


- కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరిక
- పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలి: ఎమ్మెల్యే బాలు నాయక్



**దేవరకొండ, సెప్టెంబర్ 03, (ప్రజా జ్యోతి) :** పి ఏ పల్లి మండలం అజ్మాపురం గ్రామ పరిధిలోని కొట్టాలగడ్డ తండాలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.బీఆర్ఎస్ పార్టీలో ఉన్న సమయంలో తమకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని, తమ సమస్యలను పట్టించుకునే నాయకుడు కూడా లేకపోయేవారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. తమ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడంతో పాటు కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని వారు తెలిపారు.ప్రజా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలికారు. కొత్తగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ కొట్టాలగడ్డ తండాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. అందరూ ఐక్యతతో, సమన్వయంతో పనిచేసినప్పుడే పార్టీ మరింత బలోపేతం అవుతుందని గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని పటిష్టంగా ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని, గ్రామాభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు తాను అందుబాటులో ఉంటానని తెలిపారు.కాంగ్రెస్‌లో చేరిన పలు కుటుంబాల ప్రతినిధులు జాటావత్ మోహన్, కత్తుల రవీందర్, కత్తుల అరుణ, జటావత్ రేణుక, జటావత్ శ్రీరామ్, జటావత్ లలిత, జటావత్ బాబురావు, జటావత్ చిట్టి, జటావత్ రాము, జటావత్ సింధు, జటావత్ జై రామ్, జటావత్ రోజా, తదితరులు ఎమ్మెల్యే బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈయొక్క కార్యక్రమంలో చందంపేట మండల అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, నేరేడుగొమ్ము మండల అధ్యక్షుడు బిక్కు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సన్నాయిల ఉమామహేశ్వర్, శివర్ల శ్రీనయ్య, సుక్కు నాయక్, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు భవనాలకోసం భూమి కేటాయించాలంటూ...! ఆర్డీఓ కు బార్ అసోసియేషన్ వినతి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 03,(ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ పట్టణంలో ప్రజల అవసరాలు,న్యాయవాదులు, న్యాయవ్యవస్థ సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని నూతనంగా నిర్మించ తలపెట్టిన 6 కోర్టుల భవన సముదాయానికి 5 నుంచి 6 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరుతూ గురువారం మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఆర్డిఓ ఎస్. రమణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. మిర్యాలగూడలో కోర్టుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, అన్ని కోర్టులు ఒకే ప్రాంగణంలో ఉండే విధంగా నూతన కోర్టు భవన సముదాయాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆర్డిఓకు వివరించారు.నూతన కోర్టు భవన సముదాయానికి తగిన స్థలాన్ని కేటాయించడం ద్వారాన్యాయవాదులు, కక్షిదారులు, న్యాయ సిబ్బంది, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ప్రజలకు న్యాయం మరింత సులభంగా, వేగంగా అందేలా మౌలిక వసతుల అభివృద్ధి ఎంతోఅవసరమన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు ఇసరం కరుణాకర్, సంయుక్త కార్యదర్శి రాయారపు భాస్కర్, ప్రభుత్వ సహాయన్యాయవాదులు (ఎజీపీ) గోదల వెంకటరెడ్డి, శ్రీధర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ (సి.హెచ్. రఘురామారావు, కేంద్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్ శ్రీ గూడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.కోర్టు భవన సముదాయ నిర్మాణానికి అవసరమైన 5 నుంచి 6 ఎకరాల స్థలాన్ని త్వరితగతిన కేటాయించి, ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు సహకరించాలని కోరారు.




# కేటీఆర్ రైతు మహా ధర్నాకు వ్యతిరేకంగా మిర్యాలగూడలో కాంగ్రెస్ భారీ నిరసన ర్యాలీ

- 10 ఏళ్ల బి ఆర్ ఎస్ పాలనలో రైతులకు జరిగిన అన్యాయాలను ప్రజలకు వివరిస్తూ..

1000 రోజుల కాంగ్రెస్ ప్రజా పాలన సంక్షేమాన్ని చాటుతూ ప్లకార్డులతో నిరసన





**మిర్యాలగూడ, సెప్టెంబర్ 03,(ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ అర్) ఆధ్వర్యంలోగురువారం మిర్యాలగూడ పట్టణంలో కేటీఆర్ నిర్వహిస్తున్న రైతు మహా ధర్నాకు వ్యతిరేకంగా నియోజకవర్గంలో వేలాది మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం అక్కడ బైఠాయించి ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలనలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, రైతు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ నినాదాలు చేశారు.అదే సమయంలో గత 10 ఏళ్ల బి ఆర్ ఎస్ పాలనలోచోటుచేసుకున్న అవినీతి, రైతుల పట్ల నిర్లక్ష్యం, వైఫల్యాలను ప్రజలకు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూగత పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో రైతుల సమస్యలను పట్టించుకోకుండా, రైతులకు అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో విఫలమైన కేటీఅర్ ఇప్పుడు రైతుల సమస్యలపై మహా ధర్నా అంటూ రాజకీయ నాటకాలకు తెరలేపడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వ్యవసాయ రంగానికి అండగా నిలుస్తోందని తెలిపారు.రైతుసంక్షేమం, ప్రజా సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.గత పాలనలో రైతులకు జరిగిన అన్యాయాలను ప్రజలు మరచిపోలేదని, పదేళ్ల పాలనలో రైతుల కోసం ఏమి చేశారో కేటీఆర్ ముందుగా ఆత్మపరిశీలన చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత విస్తృతంగా వివరించి, బూటకపు రాజకీయాలను ప్రజల్లో ఎండగడతామని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.ఈ నిరసన ర్యాలీలోనియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువత, రైతులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

## - ఈ నెల 7 నుంచి 10 వరకు వైభవంగా ప్రతిష్ఠాపన మహోత్సవాలు

## - ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన ఆలయ నిర్మాణ దాత వరకాంతం జంగారెడ్డి

## - భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు



**చౌటుప్పల్, సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి)**



చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం లో నూతనంగా నిర్మించిన శ్రీ బంగారు మైసమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాల ఆహ్వాన పత్రికలను ఆలయ నిర్మాణ దాత, శ్రీ ఆది మహావిష్ణు దేవాలయ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి గురువారం స్థానికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు ఏచూరి నరసింహ మాట్లాడుతూ.. గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలను ఈ నెల 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ, శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. యాగశాల ప్రవేశం, ప్రత్యేక పూజలు, హోమాలు, అధివాసాలు, పూర్ణాహుతి తదితర వైదిక క్రతువులతో ఉత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయని పేర్కొన్నారు. పరిసర గ్రామాల భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించి, అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,మాదిగ కుల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా దొంగతనాలు..

## - ముగ్గురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేసిన వన్ టౌన్ పోలీస్ లు..

## - రూ.14,500 నగదు సహా చోరీ సొత్తు స్వాధీనం..

## - అధికారులను పోలీసు సిబ్బందిని అభినందించిన...- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్

**నల్గొండ సెప్టెంబర్ 3,(ప్రజా జ్యోతి):**

నల్గొండ పట్టణంలో తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యుల ముఠాను వన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నమ్మదగిన సమాచారం మేరకు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా గత రెండు నెలల్లో ఐదు దొంగతనాలకు పాల్పడినట్లు అంగీకరించారు. నిందితుల నుంచి 30 తులాల వెండి ఆభరణాలు, నాలుగు గ్యాస్ సిలిండర్లు, మూడు బ్యాటరీలు, నాలుగు సెల్‌ఫోన్లు, రూ. 14,500 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు గతంలోనూ నేరాలకు పాల్పడి జైలుకు వెళ్లిన చరిత్ర ఉన్నట్లు పోలీసులు తెలిపారు. డీఎస్పీ కె. శివరాంరెడ్డి ఆదేశాల మేరకు నిందితులను చాకచక్యంగా పట్టుకున్న వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐలు సైదులు, వెంకటనారాయణతో పాటు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అభినందించారు.



# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




**హాలియా,సెప్టెంబర్3 (ప్రజా జ్యోతి):**

హాలియా పట్టణంలోని న్యూ కిడ్స్ పాఠశాలలో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సంద ర్భంగా పాఠశాల చిన్నారులు రాధాకృష్ణుల విభిన్న వేష ధారణలతో అలరించగా, నిర్వహించిన 'వెల్ బేబీ షో' సాంస్కృతిక ప్రదర్శనలు,ఉత్సాహభరిత ఉట్టి కొట్టే' కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీలత రవీందర్ మాట్లాడుతూ.. కృష్ణతత్వం సమస్త మానవాళిని ఐక్యం చేస్తుందని,ధర్మం ఉన్నవైపు మాత్రమే శ్రీకృష్ణుడు ఉంటారని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే ధర్మబద్ధమైన జీవితాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులను,వారి తల్లిదండ్రులను అభినందించారు. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# న్యూ జనరేషన్ స్కూల్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**గరిడేపల్లి,సెప్టెంబర్ 03(ప్రజా జ్యోతి):**

గరిడేపల్లి స్థానిక న్యూ జనరేషన్ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను గురువారం అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. చిన్నారి కృష్ణుల



లీలలు,ఉట్టి కొట్టే ఘట్టాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో భాగంగా కృష్ణుడి వేషధారణలో భార్గవ్,రితిక్ నందన్,



లిఖిత్,సుదీక్ష,మన్విత్,బిశ్వజీత్ మురిపించారు.అలాగే గోపికల వేష ధారణలో లక్ష్మీ గాయత్రి,మేఘన, జాహ్నవి,తేజశ్రీ,నందన ఆకట్టు కున్నారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపల్ ఆవుల నరసింహారావు మాట్లాడుతూ మన సనాతన సంస్కృతి,సంప్రదాయాలను, ఆధ్యాత్మిక విలువలను భావితరాలకు అందించడంలో ఇటువంటి పండుగల నిర్వహణ ఎంతగానో దోహదపడుతుంద ని పేర్కొన్నారు.శ్రీకృష్ణుడి జీవితం ద్వారా ప్రతి ఒక్కరూ ధర్మాన్ని పాటించడం, సమస్యలను ఎదుర్కొనే విధానాన్ని నేర్చుకోవాలని పిలుపునిచ్చారు.చిన్న తనం నుంచే పిల్లల్లో నైతిక విలువలను పెంపొందించేందుకు తమ పాఠశాల ఎల్లప్పుడూ ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు.వేడుకల నిర్వహణలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీలత, సుధారాణి,హాలీమా,స్వప్న,ఉపేంద్ర, స్వాతి,అనూష,లక్ష్మీ,మనీషా,దీప్తి, జాస్మిన్తో పాటు పాఠశాల సిబ్బంది నరేందర్,రాణి,నవనీత ఉపాధ్యాయులు,విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు సహకారం అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**గరిడేపల్లి,సెప్టెంబర్ 3,(ప్రజా జ్యోతి):**

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పాలన లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ నాయకులు ఆనందోత్సవాల మధ్య బైక్ ర్యాలీ నిర్వహించారు.వారు మాట్లాడుతూ రైతు రుణమాఫీ రైతు భరోసా ఉచిత విద్యుత్ గ్యాస్ సిలిండర్ ఇందిరమ్మ ఇల్లు కొత్త రేషన్ కార్డులు సన్న బియ్యం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వడ్డీ లేని రుణాలు వంటి పథకాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిందని అన్నారు. మంత్రి ఉత్తమ్ సహకారంతో హుజూర్నగర్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రంగనాథ్,కటికం ఆశా రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాంరెడ్డి, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణ ప్రసాద్,మాజీ సర్పంచ్లు సుందరి నాగేశ్వరరావు కటికం వేణు నాయకులు పరమేష్,వెంకటేశ్వర్లు, చాందిమియా, సందీప్ పలువురు నాయకులు పాల్గొన్నారు.



# ఉప్పలమ్మ తల్లి కి ఘనంగా బోనాలు

**రామన్నపేట సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి)**

రామన్నపేట పట్టణ కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన ఉప్పలమ్మ తల్లి బోనాలను పురస్కరించుకొని అమ్మ వరకు భక్తులు ఒడిబియాలు బోనాలను సమర్పించుకొని ముక్కులు చెల్లించినారు.ఈ కార్య క్రమంలో కమిటీ సభ్యులు , ప్రజా ప్రతినిధులు, వివిధ కులాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి..

## - ఆర్ అండ్ బీ పనులపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష...

**నల్గొండ సెప్టెంబర్ 3, (ప్రజా జ్యోతి ):**



రాష్ట్రవ్యాప్తంగా ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభి వృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఆర్ అండ్ బీ శాఖ పనులపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న రోడ్లు, భవనాల పనుల పురోగతి, పెండింగ్ పనులు, కొత్త ప్రాజెక్టులు, పనుల నాణ్యత, గడువులోగా పూర్తి చేయాల్సిన అంశాలపై అధికారులతో సమీక్షించారు.ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు రోడ్ల మౌలిక వసతులను మరింత బలోపేతం చేయాలని మంత్రి సూచించారు. పనుల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వేగంగా పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడొద్దని స్పష్టం చేశారు. సమావేశంలో ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ సీఎస్ వికాస్‌రాజ్, సీఈలు బీవీ రావు, ధర్మారెడ్డి, రాజేందర్, నర్సింగా రావు, రాజేశ్వర్‌రెడ్డి, వనజ తదితర అధికారులు పాల్గొన్నారు.



# ప్రతి గ్రామానికి కాంగ్రెస్ సంక్షేమ ఫలాలు

## - స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సామెల్

**తుంగతుర్తి, సెప్టెంబర్ 3,(ప్రజా జ్యోతి):**

ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి గ్రామానికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే సామెల్ అన్నారు. గురువారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్, నాగారం, జాజిరెడ్డిగూడెం, తిరుమలగిరి మండలాల లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, స్మార్ట్





రేషన్ కార్డులు, సన్నబియ్యం వంటి పథకాలను పేదలకు అందిస్తున్నామని తెలిపారు. దశాబ్దాలుగా భూములు పట్టాలు గాక అష్ట కష్టాలు పడ్డ మద్దిరాల, నూతనకల్ మండలాల రైతులకు ప్రజాప్రభుత్వంలో పట్టాలిప్పించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది, నాది అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి ఐదు లక్షల రూపాయలతో ఇల్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. గత పదేళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ నాయకులు ఎవరికి ఇండ్లను నిర్మించారో తెలపాలని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ చామంతి నరేష్, తుంగతుర్తి , నూతనకల్ సింగిల్ విండో చైర్మన్ లు గుడిపాటి సైదులు, నాగం జయసుధ,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్, నాగారం, తిరుమలగిరి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేగటి రవి, పచ్చిపాల వెంకన్న, కట్ట మల్లారెడ్డి, వెంకట బిక్షం, సుంకరీ జనార్ధన్, తుంగతుర్తి తహసిల్దార్ దయానందంతో పాటు వివిధ మండలాల ఎమ్మార్వోలు, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బుజ్జి కృష్ణుల సందడి.. రోజ్ బడ్స్ లో జన్మాష్టమి సంబరాలు

## - ముందస్తుగా ఘనంగా వేడుకలు- ఆకట్టుకున్న రాధాకృష్ణుల వేషధారణలు

## - ఆటపాటలతో అలరించిన చిన్నారులు

**చౌటుప్పల్, సెప్టెంబరు 3 (ప్రజా జ్యోతి):**

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక రోజ్ బడ్స్ పాఠశాలలో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ముందస్తుగా అత్యంత వైభవంగా నిర్వహించారు. పండుగ వాతావరణం ఉట్టిపడేలా పాఠశాల ప్రాంగణాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు సర్వాంగ సుందరంగా అలంకరించారు.ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల పౌరాణిక వేషధారణలతో పాటు రంగురంగుల సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోయారు. చిన్నారుల ముద్దుముద్దు మాటలు, చేష్టలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన కోలాటాలు, భక్తి గీతాలాపనలు, సాంస్కృతిక నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల కేరింతలు, నృత్య






ప్రదర్శనలతో పాఠశాల ఆవరణమంతా ఆధ్యాత్మిక శోభతో పాటు పండుగ సందడి నెలకొంది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బేగం జానీ మాట్లాడుతూ.. భారతీయ సనాతన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను భావితరాలకు తెలియజేసేందుకే ఇలాంటి వేడుకలను పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు నైతిక విలువలను, భారతీయ సంస్కృతిని అలవర్చుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.